janodaya

# జనోదయ

RNI No - APTEL/2022/81596

తెలుగు దినపత్రిక

కరీంనగర్ శుక్రవారం 10.04.2026 సంపుటి : 03 సంచిక : 124 పేజీలు : 08 వెల : రూ.5

Karimnagar Friday 10.04.2026 Volume: 03 Issue 124 Pages 08 Cost 5/



మెరుగైన పాత్రికేయం కోసం..జర్నలిస్టుల హక్కుల సాధనకు
బలమైన గొంతుకగా ఉన్న సీనియర్ జర్నలిస్ట్
మానసాని కృష్ణా రెడ్డి జాతీయ అధ్యక్షులుగా ఉన్న
జర్నలిస్టుల సంక్షేమ సంఘం (జెఎస్ఎస్)లో నేడే సభ్యులుగా చేరండి..చేర్పించండి
వాట్సాప్ చేయండి:8074124190

జర్నలిస్ట్స్ సంక్షేమ సంఘం Regd.No. 914/2015 JSS Journalists Sankshema Sangam JOURNALISTS SANKSHEMA SANGAM

TELANGANA ANDHRAPRADESH TRADE UNION




మానసాని కృష్ణా రెడ్డి , జెఎస్ఎస్ జాతీయ అధ్యక్షులు ,9618616110


## ఉత్కంఠ పోరులో లక్నోకు విజయం

### గెలుపు ముంగిట కోల్‌కతా బోల్తా



**కోల్‌కతా :** ఐపీఎల్‌లో ఢిల్లీ, గుజరాత్ మధ్య హోరాహోరీ పోరు మరువకముందే మరో ఉత్కంఠ పోరు అభిమానులను ఊపేసింది. ఈడెన్ గార్డెన్స్ వేదికగా కోల్‌కతా నైట్ రైడర్స్, లక్నో సూపర్ జెయింట్స్ మధ్య ఆఖరి బంతి వరకూ ఉత్కంఠ రేగిన మ్యాచ్‌లో లక్నోనే విజయం వరించింది. కేకేఆర్ నిర్దేశించిన 182 పరుగుల ఛేదనలో ఒకదశలో 128/7తో ఉన్న ఎల్ఎస్‌జీని ముకుల్ చౌదరి (27 బంతుల్లో 54 నాటౌట్, 7 ఫోర్లు, 2 సిక్స్‌లు) అసాధారణంగా పోరాడి ఒంటిచేత్తో గెలిపించాడు. అయూశ్ బదోని(34 బంతుల్లో 54,7 ఫోర్లు 2సిక్స్‌లు) కూడా లక్నో విజయంలో కీలకపాత్ర పోషించాడు. మొదట లక్నో ఆహ్వానం మేరకు మొదట బ్యాటింగ్‌కు వచ్చిన కేకేఆర్.. నిర్ణీత ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి 181 రన్స్ చేసింది. ఈ సీజన్ ఆరంభం నుంచి నిలకడగా ఆడుతున్న అంగ్‌క్రిష్ రఘువంశీ (33 బంతుల్లో 45, 5 ఫోర్లు, 2 సిక్స్‌లు), కెప్టెన్ అజింక్యా రహానే (24 బంతుల్లో 41, 4 ఫోర్లు, 2 సిక్స్‌లు) ఆరంభంలో మెరుపులు మెరిపించగా ఆఖర్లో పావెల్ (24 బంతుల్లో 39 నాటౌట్, 4 ఫోర్లు, 2 సిక్స్‌లు), కామెరూన్ గ్రీన్ (24 బంతుల్లో 32 నాటౌట్, 3 ఫోర్లు, 1 సిక్స్) రాణించి ఆ జట్టు ప్రత్యర్థి ఎదుట పోరాడగలిగే స్కోరును ఉంచగలిగారు. ఛేదనలో లక్నో దూకుడుగానే ఆడినా ఇంపాక్ట్ సబ్ వైభవ్ ఐదో ఓవర్లో ఓపెనర్లు మార్క్మ్ (22), మిచెల్ మార్ష్ (15)ను ఔట్ చేసి ఆ జట్టును దెబ్బకొట్టాడు. పంత్ (10), పూరన్ (13) సైతం విఫలమైనా ఇంపాక్ట్ ప్లేయర్ బదోని పోరాడాడు. పంత్‌తో కలిసిమూడో వికెట్ 31రన్స్ జత చేసిన అతడు.. పూరన్‌తో 22 పరుగులు జోడించాడు. ఒకపక్క వికెట్లు పడుతున్నా బదోని ఏకాగ్రత చెదరకుండా ఆడి ఆ జట్టును విజయం దిశగా నడిపించాడు. అయితే హాఫ్‌సెంచరీ తర్వాత బదోనిని అనుకుల్ రాయ్ ఔట్ చేయగా నరైన్.. షమీ (1) ని వెనక్కి పంపాడు. ఈ క్రమంలో లక్నో విజయానికి 4 ఓవర్లలో 54 పరుగులు అవసరమవగా ముకుల్ అద్భుతమే చేశాడు. అరోరా బౌలింగ్‌లో 4, 6 బాదిన అతడు.. కార్తీక్ ఓవర్లో రెండు సిక్స్‌లుకొట్టాడు. గ్రీన్ 19వ ఓవర్లోనూ రెండు సిక్స్‌లు, ఫోర్‌తో రెచ్చిపోవడంతో లక్నో గెలుపు సమీకరణం 6 బంతుల్లో 14కు మారింది. అరోరా వేసిన చివరి ఓవర్లో రెండు సిక్స్‌లు కొట్టిన అతడు..లాస్ట్ బాల్‌కు సింగిల్ తీసి లక్నోకు ఉత్కంఠవిజయాన్ని అందించాడు.



## జీవన్ రెడ్డికి కాంగ్రెస్ చాలా చేసింది

### జీవన్ రెడ్డి ఎపిసోడ్‌పై మహేశ్ గౌడ్ రియాక్షన్



**హైదరాబాద్, ఏప్రిల్ 9:** మాజీ మంత్రి జీవన్‌రెడ్డి బీఆర్ఎస్ పార్టీలో చేరాలనే విషయంపై టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ స్పందించారు. జీవన్ రెడ్డికి కాంగ్రెస్ చాలా చేసిందని ప్రస్తావించారు. జీవన్ రెడ్డికి కాంగ్రెస్ 14 సార్లు బీ ఫాం ఇచ్చిందని గుర్తుచేశారు. గురువారంగాంధీభవన్‌లో మీడియాతో మహేశ్ కుమార్ గౌడ్ మాట్లాడారు. ప్రజలు ఎన్నుకున్న నేత సీఎం రేవంత్‌రెడ్డి అని వ్యాఖ్యానించారు. రేవంత్‌రెడ్డి పోవాలి.. మార్పు రావాలి అనడానికి జీవన్ రెడ్డి ఎవరు..? అని ప్రశ్నించారు. కేసీఆర్ హయాంలో జరిగిన అవినీతి గురించి అనేక సార్లు జీవన్ రెడ్డి విమర్శించారని మహేశ్ కుమార్ గౌడ్ ప్రస్తావించారు.

# త్వరలో కారెక్కుతా

- మాజీ సీఎం కేసీఆర్‌ను కలుస్తా..
- ఆయన నాయకత్వంలో పనిచేసే అవకాశం సంతోషకరం
- కేసీఆర్‌తో నాలుగున్నర దశాబ్దాల స్నేహబంధం నాది
- బీఆర్ఎస్ హయాంలో అభివృద్ధి.. రేవంత్ పాలన అట్టర్‌ఫ్లాప్
- గత ప్రభుత్వ పథకాలు, సంక్షేమ కార్యక్రమాలు ఇప్పుడేవి?
- రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు మార్పును కోరుకుంటున్నరు
- మాజీ మంత్రి జీవన్‌రెడ్డి పార్టీలోకి సాదరంగా ఆహ్వానిస్తున్నాం
- సుదీర్ఘ రాజకీయ అనుభవం, నిబద్ధత కలిగిన నేత జీవన్‌రెడ్డి
- బీఆర్ఎస్‌తో కలిసి ప్రయాణించాలని ఆయనను కోరాం
- పార్టీలోకి వస్తే సముచిత స్థానం : వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

2లో..

రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలోనే అభివృద్ధి, సంక్షేమం బాటలో తెలంగాణ నడిచిందని మాజీ మంత్రి టీ జీవన్‌రెడ్డి స్పష్టం చేశారు. బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించేందుకు జీవన్‌రెడ్డి స్వగృహానికి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గురువారం వచ్చిన సందర్భంగా మాట్లాడారు. ఆత్మగౌరవ సమస్య, ప్రజాహిత నిర్లక్ష్యంతోనే కాంగ్రెస్‌ను వీడుతున్నట్టు స్పష్టంచేశారు. సీఎం రేవంత్‌రెడ్డి రెండున్నరేండ్ల పాలన అట్టర్‌ఫ్లాప్ అంటూ ఎద్దేవా చేశారు. రాష్ట్రసాధకుడు కేసీఆర్ నేతృత్వంలో పనిచేసే అవకాశం రావడం సంతోషంగా ఉన్నదని తెలిపారు. తెలంగాణ తొలి సీఎం కేసీఆర్‌తో తనకు 45 ఏండ్ల స్నేహం, అనుబంధం ఉన్నదని పేర్కొన్నారు. త్వరలోనే కేసీఆర్‌ను కలుస్తానని తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే మెరుగైన ఫలితాలు వస్తాయని ఆశించిన ప్రజలకు నిరాశే మిగిలిందని స్పష్టంచేశారు.


## ఆలయాల్లోకి అందరికీ ప్రవేశం ఉండాల్సిందే

- కొన్ని వర్గాలనే అనుమతిస్తే హిందూమతానికి నష్టం
- సమాజంలో చీలికలు వస్తాయి
- సుప్రీంకోర్టు స్పష్టీకరణ
- 1957 నాటి కేసులో తీర్పును ప్రస్తావించిన జస్టిస్ నాగరత్న

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 9:** ఆలయాలు, మఠాల్లోకి అందరికీ ప్రవేశం ఉండాలని, కొన్ని వర్గాలకే అనుమతి ఇచ్చి మరికొన్ని వర్గాలను నిరాకరించ టం వల్ల హిందూ మతంపై ప్రతికూల ప్రభావం పడుతుందని, సమాజంలో చీలికలు వస్తాయని సుప్రీంకోర్టు పేర్కొంది. శబరిమల తోపాటు దేశంలోని కొన్ని ఆలయాల్లో మహిళలకు ప్రవేశంపై ఉన్న ఆంక్షలకు సంబంధించి దాఖలైన పిటిషన్ల మీద 9 మంది సభ్యుల సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం విచారణను గురువారం కొనసాగించింది. అయ్యప్ప సేవా సమాజం, నాయర్ సేవా సమాజం, క్షేత్ర సంరక్షణ సమితి తరఫున సీనియ ర్ న్యాయవాది వైద్యనాథన్ వాదనలు వినిపిస్తూ.. కొన్నివర్గాల కోసం ఉన్న ఆలయాలు ఆ వర్గాలకే అనుమతి ఇస్తాయని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ధర్మాసనంలో ఒకరైన జస్టిస్ నాగరత్న స్పందిస్తూ.. 'ఏ ఆలయంలోనైనా, మఠంలోనైనా ఏదో ఒక వర్గానికే అనుమతి ఉందని, ఇతరులకు లేదని, ఇది ఆ ఆల యం, మఠం సం ప్రదాయంలో భాగమ ని ఎవరైనా చెబితే అది హిందూ మతానికి మంచిది కాదు. అనుమతి ఉన్న ఆ ప్రత్యేక వర్గానికి కూడా ఇది నష్టదాయకంగా పరిణమిస్తుంది' అని తెలిపారు. 1957లో 'వెంకటరమణ దేవరు, మైసూరు రాష్ట్రం' కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును జస్టిస్ నాగరత్న ప్రస్తావించారు. కర్ణాటకలోని వెంకటరమణ దేవరు ఆలయంలోకి గౌడ సారస్వత బ్రాహ్మణులకు తప్ప ఇతరులెవరికీ అనుమతి ఉండేది కాదు. ఈ ఆచారాన్ని సుప్రీంకోర్టు పక్కనపెట్టి హిందువులు అందరికీ ప్రవేశం కల్పిస్తూ నాడు తీర్పు చెప్పింది. దీనిని గుర్తు చేస్తూ, ఆలయాల్లోకి అందరికీ ప్రవేశం ఉండాలని జస్టిస్ నాగరత్న పేర్కొన్నారు. ఈ అభిప్రాయంతో జస్టిస్ అరవింద్‌కుమార్ ఏకీభవించారు. కేంద్ర ప్రభుత్వం తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదనలు కొనసాగించారు. దేశంలో కొన్ని ఆలయాల్లో మహిళలకు ప్రవేశం లేనట్లుగానే.. మరికొన్ని ఆలయాల్లో పురుషులకు కూడా ప్రవేశం ఉండదని, ఉన్నా కూడా ఆంక్షలతో కూడిన అనుమతి మాత్రమే ఉంటుందని.. ఇవన్నీ విశ్వాసాలు, ఆచారాల్లో భాగమేగానీ.. లింగ వివక్షకు సంబంధించినవి కావన్నారు. అందువల్లే, ఈ అంశం న్యాయసమీక్ష కిందికి రాదని స్పష్టం చేశారు. పురుషులను అనుమతించని, ఆంక్షలతో మాత్రమే అనుమతించే ఆలయాల గురించి చెబుతూ.. కేరళలోని అట్టుకల్ భగవతి, చక్కులతుకవు, కొట్టన్‌కులంగర శ్రీదేవి ఆలయాలు, పుష్కర్‌లోని బ్రహ్మ ఆలయం, కన్యాకుమారి



లోని భాగవతి అమ్మన్ ఆలయం, బిహార్ ముజఫర్ పూర్‌లోని మాతా ఆలయం, అసోంలోని కామరూప కామాఖ్య ఆలయాల్లో అమలవుతున్న సంప్రదాయాలను వివరించారు. హిందూమతం మహిళలకు పురుషులతో సమానస్థాయి మాత్రమే కాదు.. అంతకంటే గౌరవనీయమైన స్థానం ఇచ్చిందని, చారిత్రకపూర్వ కాలం నుంచి కూడా స్త్రీత్వాన్ని పూజించే సంప్రదాయం ఉందని తెలిపారు. స్త్రీ దేవతల్ని పూజించి, వారికి పురుషులు కూడా భక్తులుగా మారే సంప్రదాయం హిందూమతంలో తప్ప ప్రపంచంలో మరెక్కడా లేదన్నారు. ఈ కేసులో విచారణను సుప్రీంకోర్టు కొనసాగించనుంది.




### వాయిదాల్లేవ్..

## మొత్తం ఇవ్వాల్సిందే

- రిటైర్డ్ ఉద్యోగులకు బెనిఫిట్స్ చెల్లించాల్సిందే
- సర్కార్ సొమ్ము కాదిది.. వారు దాచుకున్నదే
- ఒక్కరికి బకాయి చెల్లింపు మిగిలిపోయినా.. ఆర్థికశాఖ ముఖ్యకార్యదర్శి కోర్టుకు రావాలి
- రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశం
- కోర్టు ఉత్తర్వులను ఆషామాషీగా తీసుకోవద్దు
- తమతో ఆటలాడొద్దంటూ ధర్మాసనం ఆగ్రహం

**హైదరాబాద్, ఏప్రిల్ 9 :** అన్ని ప్రభుత్వశాఖల్లో ఉద్యోగ విరమణ చేసిన ఉద్యోగులకు చెల్లించాల్సిన బెనిఫిట్స్ విషయంలో ప్రభుత్వం వాయిదాల పద్ధతిని ఎంచుకోవడానికి వీల్లేదని హైకోర్టు తేల్చిచెప్పింది. రిటైర్డ్ ఉద్యోగులకు చట్ట ప్రకారం చెల్లించాల్సిన పెన్షన్, జీపీఎఫ్, కమ్యుటేషన్, గ్రాట్యుటీ, ఆర్జిత సెలవు, సరెండర్ లీవ్, గ్రూపు ఇన్సూరెన్స్ తదితర ఉద్యోగ విరమణ ప్రయోజనాలను (మిగతా2లో..)



## జీవన్ రెడ్డికి కాంగ్రెస్ చాలా చేసింది

**జీవన్ రెడ్డి ఎపిసోడ్‌పై మహేశ్ గౌడ్ రియాక్షన్**



హైదరాబాద్, ఏప్రిల్ 9: మాజీ మంత్రి జీవన్‌రెడ్డి బీఆర్ఎస్ పార్టీలో చేరాలనే విషయంపై టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ స్పందించారు. జీవన్ రెడ్డికి కాంగ్రెస్ చాలా చేసిందని ప్రస్తావించారు. జీవన్ రెడ్డికి కాంగ్రెస్ 14 సార్లు బీ ఫాం ఇచ్చిందని గుర్తుచేశారు. గురువారంగాంధీభవన్‌లో మీడియాతో మహేశ్ కుమార్ గౌడ్ మాట్లాడారు. ప్రజలు ఎన్నుకున్న నేత సీఎం రేవంత్‌రెడ్డి అని వ్యాఖ్యానించారు. రేవంత్‌రెడ్డి పోవాలి.. మార్పు రావాలి అనడానికి జీవన్ రెడ్డి ఎవరు..? అని ప్రశ్నించారు. కేసీఆర్ హయాంలో జరిగిన అవినీతి గురించి అనేక సార్లు జీవన్ రెడ్డి విమర్శించారని మహేశ్ కుమార్ గౌడ్ ప్రస్తావించారు.

# త్వరలో కారెక్కుతా

- మాజీ సీఎం కేసీఆర్‌ను కలుస్తా..
- ఆయన నాయకత్వంలో పనిచేసే అవకాశం సంతోషకరం
- కేసీఆర్‌తో నాలుగున్నర దశాబ్దాల స్నేహబంధం నాది
- బీఆర్ఎస్ హయాంలో అభివృద్ధి.. రేవంత్ పాలన అట్టర్‌ఫ్లాప్
- గత ప్రభుత్వ పథకాలు, సంక్షేమ కార్యక్రమాలు ఇప్పుడేవి?
- రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు మార్పును కోరుకుంటున్నరు
- మాజీ మంత్రి జీవన్‌రెడ్డి పార్టీలోకి సాదరంగా ఆహ్వానిస్తున్నాం
- సుదీర్ఘ రాజకీయ అనుభవం, నిబద్ధత కలిగిన నేత జీవన్‌రెడ్డి
- బీఆర్ఎస్‌తో కలిసి ప్రయాణించాలని ఆయనను కోరాం
- పార్టీలోకి వస్తే సముచిత స్థానం : వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలోనే అభివృద్ధి, సంక్షేమం బాటలో తెలంగాణ నడిచిందని మాజీ మంత్రి టీ జీవన్‌రెడ్డి స్పష్టం చేశారు. బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించేందుకు జీవన్‌రెడ్డి స్వగృహానికి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గురువారం వచ్చిన సందర్భంగా మాట్లాడారు. ఆత్మగౌరవ సమస్య, ప్రజాహిత నిర్లక్ష్యంతోనే కాంగ్రెస్‌ను వీడుతున్నట్టు స్పష్టంచేశారు. సీఎం రేవంత్‌రెడ్డి రెండున్నరేండ్ల పాలన అట్టర్‌ఫ్లాప్ అంటూ ఎద్దేవా చేశారు. రాష్ట్రసాధకుడు కేసీఆర్ నేతృత్వంలో పనిచేసే అవకాశం రావడం సంతోషంగా ఉన్నదని తెలిపారు. తెలంగాణ తొలి సీఎం కేసీఆర్‌తో తనకు 45 ఏండ్ల స్నేహం, అనుబంధం ఉన్నదని పేర్కొన్నారు. త్వరలోనే కేసీఆర్‌ను కలుస్తానని తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే మెరుగైన ఫలితాలు వస్తాయని ఆశించిన ప్రజలకు నిరాశే మిగిలిందని స్పష్టంచేశారు.**

జగిత్యాల, ఏప్రిల్ 9 : రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలోనే అభివృద్ధి, సంక్షేమం బాటలో తెలంగాణ నడిచిందని మాజీ మంత్రి టీ జీవన్‌రెడ్డి స్పష్టం చేశారు. బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించేందుకు జీవన్‌రెడ్డి స్వగృహానికి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గురువారం వచ్చిన సందర్భంగా మాట్లాడారు. ఆత్మగౌరవ సమస్య, ప్రజాహిత నిర్లక్ష్యంతోనే కాంగ్రెస్‌ను వీడుతున్నట్టు స్పష్టంచేశారు. సీఎం రేవంత్‌రెడ్డి రెండున్నరేండ్ల పాలన అట్టర్‌ఫ్లాప్ అంటూ ఎద్దేవా చేశారు. రాష్ట్రసాధకుడు కేసీఆర్ నేతృత్వంలో పనిచేసే అవకాశం రావడం సంతోషంగా ఉన్నదని తెలిపారు. తెలంగాణ తొలి సీఎం కేసీఆర్‌తో తనకు 45 ఏండ్ల స్నేహం, అనుబంధం ఉన్నదని పేర్కొన్నారు. త్వరలోనే కేసీఆర్‌ను కలుస్తానని తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే మెరుగైన ఫలితాలు వస్తాయని ఆశించిన ప్రజలకు నిరాశే మిగిలిందని స్పష్టంచేశారు. కేసీఆర్ హయాంలో అమలైన సంక్షేమ కార్యక్రమాలు, పథకాలు ప్రస్తుతం కనిపించకుండా పోయాయని తెలిపారు. పార్టీలో వలసవాదులను ప్రోత్సహిస్తూ, తనలాంటి నికార్సైన కార్యకర్తలకు అన్యాయం చేయడం సరికాదని పేర్కొన్నారు. రెండున్నరేండ్ల పాలనలోనే అన్ని వర్గాల ప్రజలు మార్పు కోరుకుంటున్నారని స్పష్టంచేశారు. కేసీఆర్ పాలననే రాష్ట్ర ప్రజలు కోరుకుంటున్నారని, ఆయనతోనే రాష్ట్రం వచ్చిందనే విషయం ఎవరూ విస్మరించలేరని చెప్పారు. సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగిన జననేతగా జీవన్‌రెడ్డికి పేరుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు స్పష్టం చేశారు. ఆయన బీఆర్ఎస్‌తో కలిసి ప్రయాణించేందుకు నిర్ణయం తీసుకోవడం సంతోషంగా ఉందని, సాదరంగా ఆయనను పార్టీలోకి ఆహ్వానిస్తున్నట్టు తెలిపారు. గురువారం జగిత్యాలలోని మాజీ మంత్రి జీవన్‌రెడ్డి ఇంటికి ఉమ్మడి కరీంనగర్, నిజామాబాద్ జిల్లాల నేతలతో కలిసి కేటీఆర్ చేరుకున్నారు. ఆయనతో గంటపాటు సమావేశమయ్యారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ నేత కేసీఆర్‌తో జీవన్‌రెడ్డికి మంచి అనుబంధం, స్నేహం ఉందని తెలిపారు.రాష్ట్ర ప్రజల మోముల్లో చిరునవ్వులు తిరిగి రావాలంటే కేసీఆర్ పాలన రావాలని మాజీమంత్రి జీవన్‌రెడ్డి సైతం కోరుకుంటున్నారని, అందులో భాగంగానే బీఆర్ఎస్‌తో కలిసి ప్రయాణం సాగించేందుకు ఆయన సిద్ధపడ్డారని చెప్పారు. తెలంగాణ పునర్నిర్మాణంలో జీవన్‌రెడ్డి లాంటి అనుభవం, ప్రజా సంబంధాలు కలిగిన రాజకీయ నేత ఉండాలని కేసీఆర్ గతంలోనే అభిలాషించారని గుర్తు చేశారు. ఈ నేపథ్యంలోనే మాజీ ఎంపీ బీ వినోద్‌కుమార్ ద్వారా జీవన్‌రెడ్డిని బీఆర్ఎస్‌లోకి రావాలని కేసీఆర్ ఆహ్వానించినట్టు పేర్కొన్నారు. అయితే నిబద్ధత కలిగిన నాయకుడిగా జీవన్‌రెడ్డి కాంగ్రెస్‌లోనే కొనసాగుతానంటూ ఆహ్వానాన్ని సున్నితంగా తిరస్కరించినట్టు తెలిపారు. అయినా నాటి నుంచి నేటివరకు కేసీఆర్, జీవన్‌రెడ్డి మధ్య వ్యక్తిగత అభిమానం, గౌరవం అలాగే కొనసాగాయని చెప్పారు.

### వాయిదాల్లేవ్..

## మొత్తం ఇవ్వాల్సిందే

(మొదటి పేజీ తరువాయి)

చెల్లించాల్సిందేనని కీలక ఉత్తర్వులు జారీచేసింది. రిటైర్డ్ ఉద్యోగులకు దక్కాల్సిన బెనిఫిట్స్‌ను ఈ నెల 9వ తేదీలోగా చెల్లించాలన్న గత ఆదేశాలను పూర్తిస్థాయిలో అమలు చేయకపోవడంపై ధర్మాసనం మండిపడింది. కోర్టు ఆదేశాలను ఆషామాషీగా తీసుకోవద్దని హెచ్చరిం చింది. రిటైర్డు ఉద్యోగు లకు చట్ట ప్రకారం అన్ని బెనిఫిట్స్ చెల్లించాల్సిందేనని, ఈ విషయంలో పాక్షిక చెల్లింపులు చేస్తామంటే కుదరదని తేల్చి చెప్పింది. ఒక రిటైర్డు ఉద్యోగికి బకాయిలు చెల్లించని పరిస్థితులు ఉన్నా.. ఆర్థికశాఖ ముఖ్యకా ర్యదర్శి స్వ యంగా హైకోర్టు విచారణకు హాజరై వివరణ ఇవ్వాల్సి ఉంటుందని స్పష్టంచేసింది. ఇప్పటివరకు 737 మంది రిటైర్డు ఉద్యోగులకు దక్కాల్సిన ప్రయోజనాలు కల్పించామని ప్రభుత్వం చెప్తున్న లెకలకు, కోర్టులో దాఖలైన పిటిషన్లకు పొంతన కుదరడం లేదని ఆగ్రహం వ్యక్తంచేసింది. 737 మందికి చెల్లించామని ప్రభుత్వం చెబుతుంటే.. పరిషా రమైన పిటిషన్లు 221 మాత్రమే ఉన్నాయని చెప్పింది. అధికారులు టోకెన్లు జారీ చేసినప్పటికీ పూర్తిస్థాయిలో చెల్లింపులు జరుగలేదని మండిపడింది. మరోసారి చివరి అవకాశం ఇస్తున్నామని తెలిపింది. తదుపరి విచారణలోగా పూర్తిస్థాయిలో చెల్లించా ల్సిందేనని నొక్కి చెప్పింది. గడువు ఇస్తున్నామని చెప్పి ప్రభుత్వం అలుసుగా తీసుకోరాదని హెచ్చరించింది. కోర్టులతో ఆటలాడవద్దని కూడా స్పష్టంచేసింది. రెగ్యులర్ ఉద్యోగులకు ఒక నెల జీతం ఆగినా పట్టించుకోబోమని, కానీ పదవీ విరమణ చేసిన వారికి వాళ్ల కష్టార్జితం చెల్లించకపోతే ఉపేక్షించే ప్రసక్తే లేదని వార్నింగ్ ఇచ్చింది. ఇచ్చే సొమ్ము ప్రభుత్వానిదేమీ కాదనే విషయాన్ని పాలకులు, అధికారులు గుర్తించాలని పేర్కొంది. ఉద్యోగాలు చేసినంతకాలం కూడబెట్టిన సొంత సొమ్మునే ఉద్యోగ విరమణ తర్వాత ప్రభుత్వం వారికి చెల్లిస్తున్నదన్న కీలక విషయాన్ని విస్మరించొద్దని చెప్పింది.ఉద్యోగ విరమణ చేశాక పిల్లల చదువులు, పెండ్లిళ్లు, ఇల్లు కట్టుకోవడం వంటి ముఖ్యమైన జీవిత ప్రణాళికలను అమలు చేసుకునేందుకు అది ఉద్యోగులు దాచుకున్న సొమ్మని వివరించింది. తదుప రి విచారణ జరిగే నాటికి ఒక రిటైర్డు ఉద్యోగికి కూడా ప్రభుత్వం నుంచి బకాయిలు పెండింగ్‌లో ఉండటానికి వీల్లేదని తేల్చిచెప్పింది. రిటైర్మెంట్ బెనిఫిట్స్ చెల్లించడం లేదంటూ దాఖలైన పిటిషన్ల వారీగా ప్రభుత్వం చెల్లింపుల నివేదిక ఇవ్వాలని ఆదేశించింది. ఉద్యోగ విరమణ ప్రయోజనా లను చెల్లించాలని గత ఏడాది జారీచేసిన ఉత్తర్వులను అమలు చేయలేదం టూ దాఖలైన సుమారు 572కు పైగా కోర్టు ధికరణ పిటిషన్లను న్యాయ మూర్తి జస్టిస్ నామవరపు రాజేశ్వరరావు గురువారం విచారణ చేపట్టారు. పిటిషన్ల వారీగా లోతుగా పరిశీలన చేస్తూ సమగ్రంగా విచారణ జరిపారు. మొత్తం 221 పిటిషన్లలో ఉత్తర్వులు అమలైనట్టు తేల్చారు. మరో 3,656 మంది పిటిషనర్లకు టోకెన్లు జారీచేసి వాటిలో 1,056 మందికి చెల్లింపులు చేశారని తెలియజేసింది. ఇంకా 2,600 టోకెన్లు చెల్లించాల్సి ఉన్నదని గుర్తించింది. వీరందరికీ ఈనెల 3లోగా చెల్లిస్తామని గత విచారణలో ప్రభుత్వం ఇచ్చిన హామీ అమలు కాలేదని తప్పుపట్టింది. పూర్తిస్థాయిలో ఎం దుకు చెల్లించలేదని నిలదీసింది. తదుపరి విచారణను జూన్ 10కి వాయిదా వేసింది.





జర్నలిస్టు సంక్షేమ సంఘం
Red 914/2015
జర్నలిస్టు సంక్షేమమే పరమావధిగా
జర్నలిస్టు హక్కుల కోసం....
వాళ్ల ప్రగతి కోసం... పత్రికా స్వేచ్ఛ కోసం...
సభ్యత్వ నమోదు కోసం సంప్రదించండి సెల్ నెం॥ 9618616110

# అవయవ దానం ద్వారా ఐదుగురికి "ప్రాణదానం"

## -ఇ.వి. సతీష్ కుమార్ కు వినమ్ర నివాళి

**జనోదయ వరంగల్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 09 :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర పాలక మండలి సభ్యుడు ఇ.వి. శ్రీనివాస్ రావు తమ్ముడు, తెలుగు యువత రాష్ట్ర నాయకుడిగా సేవలందించిన ఇ.వి. సతీష్ కుమార్ (56) బ్రెయిన్ హెమరేజ్ కారణంగా హైదరాబాద్‌లోని ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ.. గురువారం బ్రెయిన్ డెడ్ స్థితిలో కన్నుమూశారు. సామాజిక, రాజకీయ రంగాలలో చురుకుగా పనిచేసిన ఆయన ప్రజలకు చేరువైన నాయకుడిగా గుర్తింపు పొందారు. ఆయన అకస్మాత్తు మరణం కుటుంబ సభ్యులకు, స్నేహితులకు



తీరని లోటుగా మిగిలింది. ఈ విషాద సమయంలోనూ కుటుంబ సభ్యులు అసాధారణ ధైర్యంతో ముందుకు వచ్చి, *ఆయన అవయవాలను దానం చేయాలని నిర్ణయించారు. ఈ మహోన్నత నిర్ణయం ద్వారా ఐదుగురికి కొత్త జీవితం లభించనుంది* సమాజానికి ఆదర్శంగా నిలిచే ఈ చర్యను పలువురు అభినందిస్తున్నారు. ఈ సందర్భంగా *సతీమణి ఇ.వి. అనురాధ, కుమారుడు ఇ.వి. అమయ్ రాణా* మాట్లాడుతూ.. ఆయన అవయవ దానం ద్వారా ఇతరులకు జీవం దక్కడం తమకు ఓదార్పునిచ్చిందని, ఆయన సేవా భావం ఎప్పటికీ స్ఫూర్తిగా నిలుస్తుందని పేర్కొన్నారు.

ఇక ఆయన *అంత్యక్రియలు శుక్రవారం (1042026) ఉదయం 11 గంటలకు శివముక్తి ధామం, పద్మాక్షమ్మ గుట్ట హనుమకొండలో* కుటుంబ సభ్యులు, ఆత్మీయుల సమక్షంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. సతీష్ కుమార్ ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ.. ఈ క్లిష్ట సమయంలో ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాము.

"అవయవ దానం - జీవదానం" అనే సందేశాన్ని సమాజానికి అందించిన ఆయనకు ఇదే మా వినమ్ర నివాళి.

**--మిత్రబృందం & కుటుంబ సభ్యులు**

# ఏప్రిల్ 18న తెలంగాణ ఉద్యమకారుల సదస్సుకు తరలిరండి గోగుల రాజిరెడ్డి పిలుపు



**మంథని (జనోదయ) ఏప్రిల్ 09:** ఈ నెల 18న హైదరాబాద్ తార్నాకలో డా. చీమ శ్రీనివాస్ అధ్యక్షతన జరిగే తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ (టఫ్) సదస్సుకు మంథని డివిజన్‌కు చెందిన ఉద్యమకారులు భారీగా తరలిరావాలని డివిజన్ అధ్యక్షుడు గోగుల రాజిరెడ్డి పిలుపునిచ్చారు. ఈ సదస్సుకు రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్సీ విజయశాంతి ముఖ్య అతిథులుగా హాజరవుతారని తెలిపారు. సదస్సులో ఉద్యమకారులకు శుభవార్త ప్రకటించే అవకాశముందని పేర్కొన్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, ఎవరూ ఆందోళన చెందవద్దని సూచించారు. సోషల్ మీడియా ద్వారా సదస్సును విస్తృతంగా ప్రచారం చేయాలని, ప్రతి మండలం నుంచి పెద్ద సంఖ్యలో ఉద్యమకారులు పాల్గొని తెలంగాణ ఉద్యమ బలాన్ని చాటాలని కోరారు. టఫ్ నాయకులు, నాయకురాళ్లు, కళాకారులు చురుకుగా పాల్గొని సదస్సును విజయవంతం చేయాలని గోగుల రాజిరెడ్డి విజ్ఞప్తి చేశారు.

# 2 పాడి గేదెల పెంపకం పథకం దరఖాస్తు గడువు ఏప్రిల్ 16 వరకు పొడిగింపు

## -కార్యనిర్వహాక సంచాలకులు జి. శ్రావణ్ కుమార్



**మంథని: ఏప్రిల్ 9 (జనోదయ):**

వార్షిక ప్రణాళిక 202526 సంవత్సరానికి గాను జిల్లాలో అమలు చేస్తున్న 2 పాడి గేదెల పెంపకం పథకానికి సంబంధించి ఆన్లైన్ దరఖాస్తుల గడువును ఏప్రిల్ 16 వరకు పొడిగించినట్లు జిల్లా షెడ్యూల్డ్ కులాల సహకార అభివృద్ధి సంస్థ లిమిటెడ్ కార్యనిర్వహక సంచాలకులు

జి. శ్రావణ్ కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలోని ఎస్సీ వర్గానికి చెందిన నిరుద్యోగ యువతి, యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఇప్పటికే ఆన్లైన్‌లో దరఖాస్తు చేసిన అభ్యర్థులు సంబంధిత మున్సిపల్ , మండల పరిషత్ కార్యాలయాల్లో తమ దరఖాస్తులను సమర్పించాలని సూచించారు.పథకానికి దరఖాస్తు చేసుకోవాలనుకునే అభ్యర్థులు ఆధార్ కార్డు, రేషన్ కార్డు/ఫుడ్ సెక్యూరిటీ కార్డు, కుల ధృవీకరణ పత్రం (మీసేవ జారీ చేసినది), ఆదాయ ధృవీకరణ పత్రం (మీసేవ జారీ చేసినది), పాస్‌పోర్ట్ సైజు ఫోటోలు సమర్పించాల్సి ఉంటుందని తెలిపారు.

అదేవిధంగా, పాడి గేదెల పథకం కోసం కనీసం 10 గుంటల భూమి కలిగి ఉండటం తప్పనిసరి అని పేర్కొన్నారు.ఆసక్తి గల అభ్యర్థులు ఏప్రిల్ 16 లోపు https://tgobmms.cgg.gov.in వెబ్‌సైట్‌లో ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కార్యనిర్వహక సంచాలకులు ఆ ప్రకటనలో తెలిపారు.

# దేవులవాడ గ్రామం లో నేరరహిత సమాజమే లక్ష్యంగా కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం..

- జైపూర్ ఏసిపి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఆకస్మిక తనిఖీలు.
- 2000 లీటర్ల బెల్లపు పానకం ధ్వంసం 70 లీటర్ల గుడుంబా స్వాధీనం.
- ఏడుగురిపై కేసులు నమోదు
- సరైన పత్రాలు లేని 37 వాహనాలు సీజ్.

**జనోదయ, ఆర్ సి చెన్నూర్ , ఏప్రిల్ 09:**

నేరాల నిర్మూలన, శాంతి భద్రతల పరిరక్షణే లక్ష్యంగా రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ అంబర్ కిషోర్ ఝా డిఐజి ఐపీఎస్, మంచిర్యాల డిసిపి ఐపీఎస్ ఆదేశాల మేరకు జైపూర్ ఏసిపి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో గురువారం తెల్లవారుజామున కోటపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని దేవులవాడ గ్రామంలో ఆకస్మికంగా కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం' నిర్వహించారు. సుమారు 50 మంది పోలీసు అధికారులు, సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొని గ్రామంలోని ప్రతి ఇంటిని తనిఖీ చేస్తూ నివాసితుల వివరాలను సేకరించారు. గ్రామంలోకి కొత్త వ్యక్తులు ఎవరైనా వచ్చారా లేదా అనుమానాస్పద వ్యక్తులు తలదాచుకుంటున్నారా అనే కోణంలో విస్తృతంగా సోదాలు నిర్వహించి, సరైన ధ్రువపత్రాలు లేని 32 ద్విచక్ర వాహనాలు మరియు 5 ఆటోలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఏసిపి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రజలలో భద్రతా భావాన్ని పెంపొందించడం, నేరస్తుల కదలికలపై నిఘా ఉంచడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని తెలిపారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై ఉక్కుపాదం మోపుతామని హెచ్చరించిన ఆయన, ముఖ్యంగా 'అరైవ్ అలైవ్' ప్రత్యేక అవగాహన కార్యక్రమంలో భాగంగా రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. మద్యం సేవించి వాహనం నడపడం, అతి వేగం వంటి నిర్లక్ష్యపు చర్యల వల్ల కుటుంబాలు వీధిన పడుతున్నాయని, హెల్మెట్ మరియు సీట్‌బెల్ట్ ధరించడం వల్ల ప్రాణాపాయం నుంచి తప్పించుకోవచ్చని ఆయన ఉదాహరణలతో వివరించారు.

వాహనదారులు తప్పనిసరిగా అన్ని రకాల పత్రాలను కలిగి ఉండాలని, నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు.

అనంతరం గ్రామంలోని గుడుంబా ప్రభావిత ప్రాంతాలపై పోలీసులు మెరుపు దాడులు నిర్వహించి, సుమారు 2000 లీటర్ల బెల్లపు పానకాన్ని అక్కడికక్కడే ధ్వంసం చేశారు. అలాగే 70 లీటర్ల నిషిద్ధ గుడుంబాను స్వాధీనం చేసుకుని, దాని తయారీ మరియు విక్రయాలకు పాల్పడుతున్న ఏడుగురు వ్యక్తులపై కేసులు నమోదు చేసినట్లు ఏసిపి వెల్లడించారు. మహిళలు మరియు చిన్న పిల్లల పట్ల అసభ్యంగా ప్రవర్తించే వారిపై కఠినంగా వ్యవహరిస్తామని, ఏదైనా ఆపద కలిగితే వెంటనే స్థానిక పోలీసులకు లేదా 'డయల్ 100'కు సమాచారం ఇవ్వాలని కోరారు. గ్రామాల రక్షణ కోసం ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని, అవి నేరాల అదుపులో కీలక పాత్ర పోషిస్తాయని సూచించారు. ఈ కార్యక్రమంలో చెన్నూర్ టౌన్ ఇన్స్పెక్టర్ బన్సీలాల్, రూరల్ సీఐ ఆర్.కృష్ణ, ఎస్సైలు సుబ్బారావు, రాజశేఖర్, జగదీశ్వర్ రెడ్డి మరియు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రకృతి ఒడిలో దాగిన పర్యాటక ప్రదేశం ఎల్. మడుగు

## మంథని సమీపంలో రమణీయ దృశ్యాలు
## 15 కిలోమీటర్ల పరిధిలో అతిథి గృహాలు రవాణా సౌకర్యాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

**జానోదయ మంథని ఏప్రిల్ 09:**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో శ్రీశైలం, ద్రాక్షారామం,కాళేశ్వరం త్రిలింగ క్షేత్రంగా పేరుగాంచిన ఈ ప్రాంతంలో గోదావరి ప్రాణహిత సరస్వతి కలిసే చోటు త్రివేణి సంగమంగా పేరుగాంచింది. మంథని నియోజకవర్గంలోని ఎల్. మడుగు మొసళ్ళ సంరక్షణ, పెంపక, అభయారణ్య కేంద్రంగా ప్రసిద్ధి చెందింది.మంథని నియోజకవర్గ కేంద్రానికి సమీపంలో 9 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఎల్. మడుగు ప్రకృతి అందాలకు అలవాలంగా ఉన్నది. సహజ ప్రకృతి అందాలు చారిత్రిక ప్రాంతాల అభివృద్ధి పై తెలంగాణ సర్కార్ దృష్టి సారించింది. రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన ఏకో టూరిజం పాలసీలు ప్రకృతి రమణీయ ప్రాంతాలు,అడవులు, సెలఏళ్ళు చేర్చింది. ప్రధానంగా జలపాతాలతో పాటు వన్యప్రాణి సంరక్షణ ప్రాంతాలను ఏకో టూరిజం లో చేర్చి అభివృద్ధికి ప్రణాళికలను సిద్ధం చేస్తోంది.ఈ ప్రయత్నాల్లో మంథని సమీపంలోని ఎల్ మడుగుకు చోటు దక్కింది. ఈ ప్రాంతంలో పర్యటకులకు మరింత ఆహ్లాదం వంచేందుకు సౌకర్యాలను కల్పిస్తూ అభివృద్ధితోపాటు ఆదాయ వనరులు పెంచేందుకు రాష్ట్ర పర్యాటక అభివృద్ధి శాఖ ప్రణాళిక రూపొందిస్తుంది. గోదావరి తీర ప్రాంతంలో పచ్చని చెట్లు, కనుచూపుమేర ప్రకృతి రమణీయత ఉట్టిపడే మంచిర్యాల జిల్లా జైపూర్ మండలం శివారం, పెద్దపెల్లి జిల్లా మంథని మండలం ఖానాపూర్ ఖాన్ సాయి పేట మధ్యలో ఎల్. మడుగు మొసళ్ళ సంరక్షణ కేంద్రం ఉంది. ఇక్కడే ఈ ప్రాంత రైతులు, ప్రజలు తమ దేవతగా కొలిచే "ఏలుపమ్మ" కొలువై ఉన్నది. ఇక్కడి గోదావరి తీరంలో ఏడాదంతా జలకళ తొనికిసలాడుతుంది. 1981లో అటవీశాఖ ఏర్పాటు చేసిన ఈ మడుగు గోదావరి నదిలో పడమర విలోచవరం గ్రామం వరకు 15 కిలోమీటర్ల మేర విస్తరించింది ఉన్నది. ఇందులో 50 కి పైగా మంచినీటి మొసళ్ళు ఉన్నాయి.వేలాదిగా నీటి కుక్కలు,తాబేల్లతో పాటు తీర ప్రాంతంలో వివిధ రకాల పక్షులు విహరిస్తుంటాయి. ఎల్ మడుగులో మోసల్లను, నీటి కుక్కలను చూసేందుకు సరిహద్దు రాష్ట్రాల నుంచి పర్యాటకులు వస్తుంటారు. సమీపంలోని గుట్టలపై వాచ్ టవర్ నిర్మించారు. ఈ టవర్ నుంచి ఇక్కడి ప్రకృతి అందాలు తిలకించవచ్చు.మొసళ్ళ పార్కు తీరం వెంట పర్యాటకుల సౌకర్యం కోసం ప్రత్యేకంగా అతిథి గృహాలు, ట్రెక్కింగ్ అవకాశాలను మెరుగుపరుస్తున్నారు. ఈ మొనళ్ళ పార్కు సందర్శించేందుకు వరంగల్, హైదరాబాద్, ఏటూరు నాగారం నుంచి ప్రత్యేక ప్రయాణ సౌకర్యాలను ఏర్పాటు చేసేందుకు ప్రణాళికను సిద్ధం చేస్తున్నట్లు అధికారులు వెల్లడించారు.

### ఏకో టూరిజనికి ప్రాధాన్యత పర్యాటక అభివృద్ధి: సంస్థ చైర్మన్ రమేష్ రెడ్డి

నూతన పర్యాటక పాలసీలో ఏ కోరిజానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వడంతో రాష్ట్రవ్యాప్తంగా ప్రకృతి రమణీయత కలిగిన ప్రాంతాలను గుర్తించి అభివృద్ధి ప్రణాళికను సిద్ధం చేస్తున్నట్లు రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి చెప్పారు. ఇందులో భాగంగా దక్షిణ తెలంగాణలో నల్లమల అటవీ ప్రాంతంలోని వన్యప్రాణి సంరక్షణ ప్రాంతాలు ఉత్తర తెలంగాణలో గోదావరి తీర ప్రాంతంలోని మొసళ్ల పార్కును అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు. అలాగే రాష్ట్రవ్యాప్తంగా 17 సర్క్యూట్లలో 64 ఏకో టూరిజం ప్రాంతాలుగా గుర్తించినట్లు తెలిపారు.






# ఆర్టిజన్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి – ఇఫ్టు డిమాండ్




**గోదావరిఖని: ఏప్రిల్ 09 (జనోదయ):** రాష్ట్రంలో అత్యవసర విద్యుత్ విభాగంలో పనిచేస్తున్న విద్యుత్ కార్మికులు 20వేల మంది నిరవధిక సమ్మెలోకి వెళ్లడం జరిగిందని, వారి డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని, విద్యుత్ కార్మికుల సమ్మెకు ఐ ఎఫ్ టి యు పెద్దపల్లి జిల్లా కమిటీ సంపూర్ణ మద్దతును తెలియజేస్తుందని ఇఫ్టు నేత ఐ. కృష్ణ తెలిపారు.

గురువారం ఇఫ్టు ముఖ్య కార్యకర్తల సమావేశం గోదావరిఖని యూనియన్ కార్యాలయంలో జరిగింది.

ఈ సమావేశంలో ఇఫ్టు రాష్ట్ర అధ్యక్షులు ఐ కృష్ణ మాట్లాడుతూ రాష్ట్రంలో అత్యవసర విభాగమైనా విద్యుత్ శాఖలో సుమారు 20వేల మంది కాంట్రాక్టు కార్మికులు నిరవధిక సమ్మెలోకి వెళ్లారని, విద్యుత్ ఆర్టిజన్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో కార్మికులు నిరవధిక సమ్మెను చేపట్టడం జరిగిందన్నారు. వీరికి ఏపీఎస్ఈసి రూల్స్ వర్తింప చేసి అమలు చేయాలని, టీజీ ఎన్పీడీసీఎల్ ను టీజీ ఎస్పీడీసీఎల్ లలో విలీనం చేయాలని పేర్కొన్నారు. అన్ని అర్హతలు ఉన్నప్పటికీ 2016 డిసెంబర్ 4 ముందు ఉండే కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ కార్మికులుగా పనిచేస్తున్న వారిని వెంటనే ఆర్టిజన్లుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న పీస్ రేట్ కార్మికులకు జీవో నెంబర్ 11 ప్రకారం కనీస వేతనాలు అమలు చేయాలని, 2016 పి అర్ సి ని అమలు చేయాలని తదితర సమస్యల పరిష్కారం కోసం కార్మికులు ఈ సమ్మెలోకి వెళ్లారని ప్రభుత్వం ఈ కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా మొండి వైఖరినీ అవలంబిస్తుందని విమర్శించారు. సమస్యలు పరిష్కారం అయ్యేంత వరకు ఇఫ్టు కార్మికులకు అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.

ఈ సమావేశంలో ఐ ఎఫ్ టీ యు జిల్లా నాయకులు ఏ వెంకన్న, ఈ నరేష్, బి అశోక్, ఐ రాజేశం, ఎస్ రాజన్న, ప్రేమ్ కుమార్. తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్ పర్యటన లో అపశృతి

**జనోదయ జగిత్యాల ప్రతినిధి ఏప్రిల్ 09:** గురువారం జగిత్యాల పర్యటనలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి జీవన్ రెడ్డిని పార్టీలో చేరమని ఆహ్వానించడానికి ఆయన ఇంటికి వెళ్లినప్పుడు కార్యకర్తల మధ్య తొక్కిసలాట జరిగింది. ఈ ఘటనలో కవరేజీకి వెళ్లిన క్యూ న్యూస్ రిపోర్టర్ వాకొడే సాయి కుమార్ కాలు విరిగింది. మరికొందరు జర్నలిస్టులు కూడా గాయపడ్డారు మరియు పలువురి కెమెరాలు ధ్వంసం అయ్యాయి. ఈ సంఘటన కేటీఆర్ పర్యటనలో అపశృతిగా మారింది.



# కేటీఆర్ పర్యటనలో గాయపడిన మీడియా ప్రతినిధికి పరామర్శ

**జనోదయ జగిత్యాల ప్రతినిధి ఏప్రిల్ 09:** జగిత్యాల జిల్లాలో కే. తారక రామారావు కేటీఆర్ పర్యటన సందర్భంగా గాయపడిన క్యూ న్యూస్ మీడియా ప్రతినిధి సాయిని ఆసుపత్రిలో పలువురు నాయకులు పరామర్శించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి, ఎమ్మెల్సీ ఎల్. రమణ, కోరుట్ల ఎమ్మెల్యే డా. సంజయ్, మాజీ జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్లు ఆసుపత్రికి వెళ్లి సాయి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. డా. సంజయ్ మాట్లాడుతూ, సాయి వైద్య నివేదికలను పరిశీలించిన అనంతరం ఎలాంటి ప్రమాదం లేదని, స్వల్ప గాయాలే అయ్యాయని తెలిపారు. అలాగే, సాయి వైద్యం మా బాధ్యత అని కేటీఆర్ భరోసా ఇచ్చారని పేర్కొన్నారు. ఈ ఘటనపై నాయకులు



సాయి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ, అవసరమైన అన్ని వైద్య సౌకర్యాలు అందిస్తామని తెలిపారు.

## అంబేద్కర్ జయంతి వేడుకలను విజయవంతం చేయాలి

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**జనోదయ మంథని ఏప్రిల్ 09:** ఏప్రిల్ 14న జిల్లా కేంద్రంలో నిర్వహించు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలలో ప్రజలందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.ఏప్రిల్ 14న ఉదయం గం.1000 లకు బస్ స్టాండ్ వద్ద అంబేద్కర్ చౌరస్తాలో నిర్వహించు డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ జయంతి వేడుకలలో ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు, ఉద్యోగులు, వివిధ సంఘాల నాయకులు, ప్రతినిధులు, ప్రజలందరూ అధిక సంఖ్యలో పాల్గొని జయంతి వేడుకలను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో కోరారు.



## విద్యుత్ కార్మికుల నిరవధిక సమ్మె

**జనోదయ మంథని ఏప్రిల్ 09:** మంథని డిఈ కార్యాలయం వద్ద విద్యుత్ కార్మికులు తమ డిమాండ్ల పరిష్కారం కోసం చేపట్టిన నిరవధిక సమ్మె రెండవ రోజుకు చేరింది. తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్, ఆన్ మ్యాన్ ఎంప్లాయిస్ జేఏసీ ఆధ్వర్యంలో జరిగిన ఈ నిరసనలో ఆర్టిజన్ కార్మికులకు ఏపీఎస్ఈబీ సర్వీస్ రూల్స్ అమలు చేయాలని, ఆన్ మ్యాన్ కార్మికులను ఆర్టిజన్స్‌గా గుర్తించాలని డిమాండ్ చేశారు. అలాగే మీటర్ రీడర్స్, పీస్ రేటు కార్మికులకు జీవో నెం.11 ప్రకారం కనీస వేతనాలు అమలు చేయాలని కోరారు.



## 'ఖని' ప్రభుత్వాసుపత్రి సెక్యూరిటీ గార్డ్ ను పరామర్శించిన ఎమ్మెల్యే

**జనోదయ గోదావరిఖని ఏప్రిల్ 09:** హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న గోదావరిఖని ప్రభుత్వాసుపత్రి సీనియర్ సెక్యూరిటీ గార్డ్ బావు ఐలయ్య యాదవ్ ను గురువారం రామగుండం ఎమ్మెల్యే ఎం ఎస్ రాజ్ ఠాగూర్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఐలయ్య ఆరోగ్య పరిస్థితుల గురించి ఎమ్మెల్యే నిమ్స్ ఆసుపత్రి డాక్టర్ అమ్రేష్ ను అడిగి తెలుసుకున్నారు. బావు ఐలయ్య యాదవ్ ప్రత్యేకంగా చికిత్స అందిస్తున్న డాక్టర్ అమరేష్ తో మరియు వైద్య బృందంతో మాట్లాడి ప్రస్తుతం కొనసాగుతున్న చికిత్స విధానం, ఆరోగ్య పురోగతి గురించి వివరాలు తెలుసుకున్నారు. వీరి వెంట కాంగ్రెస్ పార్టీ కార్పొరేషన్ అధ్యక్షులు బొంతల రాజేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు



## జైపూర్ మండల్ రామారావుపేట గ్రామంలో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం తో పాటు వాహనాల తనిఖీలు

**జనోదయ ఆర్ సి చెన్నూర్ ఏప్రిల్ 09:** జైపూర్ సిఐ నవీన్ ఎస్సై రాజశేఖర్ ఆధ్వర్యంలో రామారావుపేట గ్రామంలో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జైపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గ్రామ ప్రజలతో ప్రత్యక్షంగా మమేకమై, వారితో మాట్లాడి ప్రజలకు భద్రతా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీఐ ఆస్తి సంబంధిత నేరాలు, రోడ్డు ప్రమాదాలు మరియు సైబర్ మోసాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ముఖ్యంగా అపరిచితులపై అప్రమత్తంగా ఉండడం, ట్రాఫిక్ నియమాలు పాటించడం, ఆన్‌లైన్ లావాదేవీలలో జాగ్రత్తలు తీసుకోవడం వంటి అంశాలపై ప్రజలకు స్పష్టమైన సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా పోలీసులు వాహనాల తనిఖీలు నిర్వహించగా, సరైన పత్రాలు లేని 66 రెండు చక్రాల వాహనాలు మరియు 3 ఆటోలను స్వాధీనం చేసుకున్నారు. వాహనదారులు తప్పనిసరిగా చట్టబద్ధమైన పత్రాలు కలిగి ఉండాలని, లేకపోతే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.




# ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి

## వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

**జనోదయ వరంగల్ క్రైమ్ ఏప్రిల్ 09:** ప్రజలు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించి సురక్షిత ప్రయాణానికి సహకరించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ప్రజలకు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం భాగంగా రాష్ట్ర ముఖ్య కార్యదర్శి రామకృష్ణ రావు, పోలీస్ డిజిపి శివధర్ రెడ్డి ఏర్పాటు చేసిన వీడియో సమావేశంలో వరంగల్ సీపీ అర్రైవ్ ఆలైవ్ కార్యక్రమానికి సంబంధించి రోడ్డు ప్రమాదాల నివారణ కోసం వరంగల్ పోలీస్ కమిషనరేట్ లో పోలీసుల ఆధ్వర్యంలో చేపట్టే కార్యక్రమాలను వివరిస్తూ... ఈ నెల ఏప్రిల్ 13 నుండి 18 వరకు వారాంతపు రోడ్డు భద్రత కార్యక్రమాలు నిర్వహించబడుతాయని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలియజేశారు. ఈ అర్రైవ్ ఆలైవ్ కార్యక్రమాల్లో భాగంగా మొదటి రోజు గ్రామస్థాయిలో రోడ్డు భద్రత కమిటీల ఏర్పాటు చేసి, సభ్యులతో ప్రమాణం చేయించడం జరుగుతుందని . రెండవ రోజు డా. బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా విగ్రహాల వద్ద ట్రాఫిక్ నిబంధనలు పాటించేందుకు ప్రజలతో ప్రమాణం చేయించడంతో పాటు ప్రమాదాలకు గురయ్యే కూడళ్లను గుర్తించడంతో పాటు తగు చర్యలు తీసుకోబడుతాయని తెలిపారు.

మూడవ రోజు బాలల రోడ్డు భద్రత దినోత్సవంగా నిర్వహించి, విద్యార్థులకు రోడ్డు దాటే విధానం, హెల్మెట్, సీట్‌బెల్ట్ వినియోగంపై అవగాహన కల్పించబడుతుందని, నాలుగవ రోజు సోషల్ మీడియా ద్వారా అధికారులు, ప్రజలు రోడ్డు భద్రతపై చైతన్యం పెంపొందించే కార్యక్రమాలు చేపట్టడంతో పాటు డ్రైవర్లపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించి భద్రతా ప్రమాణాలు పరిశీలిస్తారన్నారు. ఐదవ రోజు గోల్డెన్ అవర్ స్పందనపై శిక్షణ కార్యక్రమం నిర్వహించి ప్రమాదాల సమయంలో ప్రాణాలను రక్షించే విధానాలపై అవగాహన కల్పింబడుతుందని,ఆరవ రోజు జీరో ఎన్‌ఫోర్స్‌మెంట్ డేగా నిర్వహించి ట్రాఫిక్ ఉల్లంఘనదారులకు జరిమానాలు విధించకుండా కౌన్సిలింగ్ ద్వారా అవగాహన సదస్సు నిర్వహించ బడుతాయని పోలీస్ కమిషనర్ అధికారులకు వివరించారు.

ఈ కార్యక్రమాల ద్వారా ప్రజల్లో రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించి, ప్రమాదాలను తగ్గించడం ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. సమావేశంలో డీసీపీలు కవిత, అంకిత్ కుమార్, అదనపు డీసీపీ ప్రభాకర్ రావు, ఏసీపీలు సత్యనారాయణ, జాన్ నర్సింహులు, ఇన్స్ స్పెక్టర్లు సీతారెడ్డి, సుజాత, శ్రీనివాస్, రమేష్ లు పాల్గొన్నారు.

